క్లుప్తంగా

ఆత్మరక్షణకు కరాటే దోహదం

డీసీసీబీ చైర్మన్ సత్తయ్య



డీసీసీబీ చైర్మన్‌ను సన్మానిస్తున్న కరాటే అకాడమీ సభ్యులు

తుర్కయంజాల్ : కరాటేతో విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెరుగుతుందని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వీఎస్ కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్, వీఎస్ కరాటే అకాడమీ ఫౌండర్ నరేందర్, అతిథులు శ్రీనివాస్, నర్సింగ్, యాదిరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన బీజేపీ నాయకులు



ఇంద్రసేన రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

తుర్కయంజాల్: త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డిని ఆదివారం రాజ్‌భవన్‌లో పలువురు ఇబ్రహీంపట్నం బీజేపీ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు ప్రతాప్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పురుషోత్తంలు ఉన్నారు.

కేటీఆర్‌ను కలిసిన చంద్రశేఖర్‌రెడ్డి



తలకొండపల్లి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్లమెంట్ ఎన్నికల నిమిత్తం అచ్చంపేట్ పట్టణంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా తలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి అచ్చంపేట్‌కు వచ్చిన కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజాధారణ బీఆర్ఎస్ వైపు ఉందని, పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని చంద్రశేఖర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఫార్మాసిటీపై స్పష్టమైన ప్రకటన చేయాలి

బీజేపీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్

యాచారం: ఫార్మాసిటీపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇచ్చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని, రైతులకు తిరిగి ఆ భూములు ఇచ్చేస్తామని కాంగ్రెస్ పెద్దలు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చినట్లు చెప్పారు. కానీ, ప్రస్తుతం ఒకసారి ఫార్మాసిటీ రద్దు అని, మరో మారు ఉంటుందనే ప్రకటనలతో రైతుల్లో అయోమయం నెలకొందని ఆరోపించారు.

చిన్నారెడ్డి నియామకంపై హర్షం

తలకొండపల్లి: రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌గా మాజీ మంత్రి చిన్నారెడ్డి నియామకంపై ఎస్సీసెల్ మండల చైర్మన్ చెన్నకేశవులు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. మీ సలహాలు, సూచనల మార్గదర్శకత్వంలో రాష్ట్ర మరింత ముందుకు వెళ్తుందని చెన్నకేశవులు అభిప్రాయపడ్డారు. పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.


నూతన కార్యవర్గం ఎన్నిక

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లోని తిరుమల నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి భాస్కర్ గౌడ్, కోశాధికారిగా జగదీశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా సేవ్యానాయక్, పాండురంగారెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా బిక్షంచారి, హుస్సేన్, గౌరవ అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి, అంజిరెడి ఎన్నుకున్నారు.

చారిత్రాత్మకం వేదాద్రి ఆలయం

భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధి ● మార్చి 5 నుంచి 7 వరకు బ్రహ్మోత్సవాలు





వేదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయం (ఇన్‌సెట్‌లో) పూజలందుకుంటున్న స్వామివారు

తలకొండపల్లి: వేదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మికత ఆహ్లాదాన్ని పంచుతోంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగు బంగారంలా విరాజిల్లుతోంది. మండల పరిధిలోని వెల్జాల్‌లో 1000 ఏళ్ల కిందట స్వామి ఇచ్చట వెలిసియున్నాడని పూర్వీకుల సమాచారం. నాటి నుంచి నేటి వరకు నిత్య పూజలందుకుంటూ యాదాద్రి లక్ష్మీనృసింహ్మస్వామిగా ప్రసిద్ధి పొందింది.

దాతల సహాయంతో..

ఇటీవల దాతల సహాయంతో వేదాద్రి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయం పునర్నిర్మింపబడింది. మొదట చిన్నగుడి మాత్రమే ఉంది. దాతల సహాయంతో గర్భగుడిని నిర్మించారు. ఆలయ ముఖ ద్వారం చూడ ముచ్చటగా నిర్మించారు. విశాలమైన హాల్, వంటలు చేసుకోవాడానికి వంటగది, చుట్టూరా కంపౌండ్‌వాల్ నిర్మించారు. భక్తులు వేదాద్రి శ్రీలక్ష్మీనృసింస్వామిని, యాదాద్రి లక్ష్మీనృసింహస్వామిగా కొలుస్తున్నారు.

ఆలయ విశిష్టత

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి చెందింది. సమీప పట్టణాల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. సమీప పట్టణాలైన హైదరాబాద్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, అచ్చంపేట్, శంషాబాద్, వికారాబాద్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, నల్లగొండ, తదితర పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు, ధర్మకర్త శ్రీనివాసామూర్తి శర్మ తెలిపారు. భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు.

మార్చి 5 నుంచి 7వరకు బ్రహ్మోత్సవాలు

మార్చి 5న ప్రారంభమైమయి మూడు రోజు పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు అన్నప్రసాద వితరణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ మూర్తి శర్మ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఎంపీ రాములు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ మల్లు రవి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారని, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏలె మనోజ్ జయంతి సందర్భంగా ఎలె నిరంజన్, వేదశ్రీల అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ తోటివారికి సాయం అందించాలన్నారు. జీవితంలో చేసిన మంచిపనులు చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా చైర్మన్ జులురి రమేశ్, మాజీ రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాన య్య, లయన్స్ క్లబ్ పీఆర్‌ఓ పాషా, లయన్స్‌క్లబ్ సభ్యులు కొండల్ రెడ్డి, బాలకృష్ణ, రామ్మోహన్, బిచ్యానాయక్, పాండురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణం ఎలా ఉంది...

ఆమనగల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పలువురు మహిళా ప్రయాణికులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉచిత ప్రయాణం ఎలా ఉందని మహిళలతో మాట్లాడారు. ప్రభుత్వం మహిళా అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మరో రెండు పథకాలను రెండు రోజులలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్ ఇరుకుగా ఉందని, బస్టాండ్‌ను విస్తరించాలని ఎమ్మెల్యేను కోరారు. బస్టాండ్ అభివృద్ధికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి హామీ ఇచ్చారు.

నాణ్యమైన విద్యనందించాలి

ఇబ్రహీంపట్నం సివిల్ కోర్టు జడ్జి యశ్వంత్‌సింగ్ చౌహాన్



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

ఇబ్రహీంపట్నం రూరల్: అందరికి నాణ్యమైన విద్యానందించాలని, పాఠశాలలు సామాజిక బాధ్యతతో నడిపించాలని ఇబ్రహీంపట్నం సివిల్ కోర్టు జడ్జి యశ్వంత్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని మౌంట్ లిటేరా జీ కిడ్జ్ స్కూల్ వార్షికోత్సం వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా జీలెర్న్ లిమిటెడ్ నేషనల్ హెడ్ కింగ్స్ స్టన్ డి సైజా ,ఇబ్రహీంపట్నం కోర్టు సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ చౌహాన్‌లు ముఖ్యఅతితులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో అలరింపజేశారు. సంస్కృతిక కార్యక్రమాలు, కరాటే విన్యాసాలు తల్లిదండ్రులను అందపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం సివిల్ కోర్టు జడ్జి యశ్వంత్ సింగ్ చౌహాన్‌లు మాట్లాడుతూ.. తమ కమారుడిని ఈ యొక్క పాఠశాలలో చేర్పించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. పాఠశాలలో విద్యాభోదన బాగుందన్నారు. ఇబ్రహీంపట్నంలో తొలి సీబీఎస్‌ఈ పాఠశాల ఇబ్రహీంపట్నం నడిబొడ్డున నిర్వహించడం బాగుందన్నారు. చదువుకునే రోజుల నుంచే చట్టాలపై అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవం



కడ్తాల్: రథాన్ని ఊరేగిస్తున్న భక్తులు



ఆరుట్లలో ఊరేగింపుగా వస్తున్న వేణుగోపాల స్వామివారు

కడ్తాల్ : మండల కేంద్రంలోని ఆలయంలో కొలువైయున్న లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు ఆదివారం తెల్లవారు జామున స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి రథోత్సవంలో పాల్గొని, గోవిందా నామస్మరణతో రథాన్ని ఊరేగించారు. రథోత్సవం సందర్భంగా గ్రామ ప్రధాన వీధులన్నీ భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగాయి. యువకులు, భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. రథోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు జరిపారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి ఎస్ఐలు వరప్రసాద్, బాల్‌రాం, శ్రీకాంత్‌లు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, ఉత్సవ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు నరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శాయిరెడ్డి, యాదయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, వేదపండితులు వెంకటేశ్వర శర్మ, అర్చకులు శ్రీధర్, వేణుగోపాల్, వెంకటేశ్, రఘు, శ్రీమన్నారాయణ, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం

మంచాల: మండలంలోని ఆరుట్లలో వేణుగోపాల స్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగించారు. రథం ఎదుట భక్తి పాటలతో కోలాటాలు, భజనలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్ఐ హన్మంతరెడ్డికి నివాళి



హన్మంతరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఐ, తదితరులు

ఆమనగల్లు: పట్టణంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో ఆదివారం దివంగత ఎస్ఐ కాసం హన్మంతరెడ్డి వర్ధంతిని వేడుకగా నిర్వహించారు. ఆమనగల్లు ఎస్ఐగా పనిచేస్తూ విధి నిర్వహణలో నక్సల్స్ చేతిలో హత్యకు గురయ్యారు. పోలీసు స్టేషన్ ఆవరణలో హన్మంతరెడ్డి విగ్రహానికి సీఐ విజయ్‌కుమార్, కాసం హన్మంతరెడ్డి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ బాల్‌రాంనాయక్, హన్మంతరెడ్డి కుటుంబ సభ్యులు రాంరెడ్డి, సాయిబాబా, జ్యోతి, లక్ష్మి, దయాకిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కృపేష్, జెడ్పీటీసీ మహిపాల్

ఇబ్రహీంపట్నం రూరల్: గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ కృపేష్, జెడ్పీటీసీ మహిపాల్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పోచారంలో రూ.24 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ కృపేష్, జెడ్పీటీసీ మహిపాల్ ముఖ్యఅథితులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రి భట్టిని కలిసిన నాయకులు



మల్లు భట్టి విక్రమార్కతో కాంగ్రెస్ నేతలు

ఆమనగల్లు: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలుసుకున్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలం మానాల లక్ష్మీపురంలో జరిగిన కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్కను నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ జంగయ్య, మాజీ సర్పంచ్ కేశవులు తదితరులు కలిశారు.

సీఐని సత్కరించిన నాయకులు



ఆమనగల్లు: ఆమనగల్లు సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను ఆదివారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ కార్యాలయంలో విజయ్ కుమార్‌ను మున్సిపాలిటీ కౌన్సిలర్ చెన్నకేశవులు, నాయకులు పాండు, శ్రీను తదితరులు కలిసి సత్కరించారు.

డీఎస్సీ-2008 అభ్యర్థులకు న్యాయం చేయండి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న అభ్యర్థులు

యాచారం: డీఎస్సీ–2008 అభ్యర్థులకు న్యాయం చేసేలా కృషి చేయాలని, మెరిట్‌లో సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే ఉద్యోగవకాశాలు కల్పించాలని రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఇచ్చిందని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 2008 అభ్యర్థులకు న్యాయం చేసిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జంగయ్య, మహేందర్, రవి తదితరులు ఉన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం



కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న నాయకులు

కడ్తాల్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్‌లో నిర్వహిస్తున్న పార్టీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌కు, కడ్తాల్ మండల కేంద్రంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన అచ్చంపేట్ బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిలు, అంజి, శ్రీశైలంయాదవ్, మహేశ్, రమేశ్,లాయక్‌అలీ, సేవ్యానాయక్, వెంకట్‌రెడ్డి, పాండునాయక్, చంద్రమౌళి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

ఆలయ సేవా కార్యకర్తలకు సన్మానం



సేవా కార్యకర్తలను సన్మానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

కడ్తాల్: మండల కేంద్రంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, ఆలయ సేవా కార్యకర్తలకు, జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయసేవ కార్యకర్తలకు నూతన వస్త్రాలతో పాటు, శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ సేవా కార్యకర్తలు భజన కార్యక్రమాలతో పాటు, ఆలయంలో చేస్తున్న వివిధ రకాల సేవలు అభినందనీయమని కొనియాడారు. సేవా కమిటీ సభ్యులకు ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ఉత్సవ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, బ్రహ్మచారి, నరేందర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, సత్యం, యాట నర్సింహ, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తుర్కయంజాల్: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 2002–03 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు అప్యాయంగా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు.

యాచారంలో..

యాచారం: మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. 2007–08 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు చౌదర్‌పల్లి గేట్ సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువుకున్న నందివనపర్తి ఉన్నత పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు కావాల్సిన సామగ్రిని అందజేసేలా నిర్ణయించుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

మెజార్టీ ఎంపీ స్థానాలు మావే..

- చేవెళ్లను సోనియాకు కానుకగా ఇస్తాం
- బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటే
- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న నేతలు
- మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్‌చార్జి కేఎల్ఆర్



పార్టీలో చేరిన వారితో కేఎల్ఆర్ తదితరులు

మహేశ్వరం: త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకొని, సోనియా గాంధీకి కానుకగా ఇస్తామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు కర్రోళ్ల చందు ముదిరాజ్‌తో పాటు పలువురు కార్యకర్తలు కెఎల్ఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఆయన వెల్లడించారు. పార్టీకి నియోజకవర్గం కంచుకోట అని, కొందరు పార్టీ నుంచి పదువులు అనుభవించి, కన్నతల్లి లాంటి పార్టీని వదిలి, ఇతర పార్టీలోకి వెళ్లారని ఆరోపించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని, ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కెఎల్ఆర్ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని గ్రహించి, ఇతర పార్టీల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, మండల నాయకులు కాకి ఈశ్వర్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, కూన యాదయ్య, లాజర్, రాములు, రఘుపతి, వగ్గు శ్రీకాంత్, జంగయ్య పరమేష్, చందు, మహేందర్ పలువురు పాల్గొన్నారు.